

మాట్లాడుతున్న ఎర్ర సత్యనారాయణ, పక్కన ఎంపీ ఆర్.కృష్ణయ్య

## ప్రభుత్వమే చిప్స్ తయారీ పరిశ్రమను నిర్వహించాలి

**రాంనగర్, జనవరి 13 (ఆంధ్రజ్యోతి):** అంతర్జాతీయ విపణిలో అత్యంత ప్రాధాన్యమైన చిప్స్ తయారీ పరిశ్రమను ప్రభుత్వమే నిర్వహించాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ డిమాండ్ చేశారు. శనివారం బీసీ భవన్‌లో ఎంపీ ఆర్.కృష్ణయ్యతో కలిసి ఆయన మాట్లాడారు. చిప్స్ పరిశ్రమ ద్వారా వచ్చే పారిశ్రామిక, ఆర్థిక లాభాలను గమనించిన కేంద్ర ప్రభుత్వం కూడా గతంలోనే ఉచితంగా సబ్సిడీ రూపేణ 8 వేల కోట్లను ప్రోత్సాహకరంగా ప్రకటించిన అంశాన్ని గుర్తు చేశారు. గుజ్జకృష్ణ, నీల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగాన్ని బలోపేతం చేయాలి



మాట్లాడుతున్న ఎం.పరశురాం

**నల్లకుంట, జనవరి 13 (ఆంధ్రజ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి విద్యారంగాన్ని బలోపేతం చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) రాష్ట్ర అధ్యక్షుడు ఎం.పరశురాం డిమాండ్ చేశారు. శనివారం విద్యానగర్‌లోని పీడీఎస్‌యూ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మాజీ సీఎం కేసీఆర్ తొమ్మిదేళ్ల పాలనలో ప్రభుత్వ విద్యారంగం పూర్తిగా కుంటుపడిందన్నారు. అరకొర నిధుల కేటాయింపుతో విద్యావ్యవస్థ సమస్యలకు నిలయంగా మారిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలన్నారు. కార్యక్రమంలో రియాజ్, నాగరాజు, సతీష్, రమేష్, నర్సింహారెడ్డి పాల్గొన్నారు.



పాదయాత్ర బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రజ్ఞారాజు తదితరులు

## 21 నుంచి శ్రీవారి తిరుమల మహాపాదయాత్ర

**బర్కత్‌పుర, జనవరి 13 (ఆంధ్రజ్యోతి):** గడప గడపకు భగవద్గీతను అందించడం 'గోవు, గోవిందుడు, గీత' అనే నినాదంతో ఈనెల 21 నుంచి శ్రీవారి తిరుమల మహాపాదయాత్ర నిర్వహిస్తున్నట్లు లక్ష్య సాధన ఫౌండేషన్ ఛైర్మన్ ప్రజ్ఞారాజు వెల్లడించారు. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో మహాపాదయాత్ర బ్రోచర్ ఆవిష్కరించారు. పాదయాత్ర నిర్వాహకులు విజయలక్ష్మి దేవాలయ ప్రధాన అర్చకులు గట్టు అరుంధతి రంగాచార్యులతో కలిసి ఆయన మాట్లాడారు. 21న కేపీహెచ్‌బీ కాలనీలో మహాపాదయాత్ర ప్రారంభమై 40 రోజుల అనంతరం మార్చి 3న తిరుమల చేరుకుంటుందన్నారు. కల్యాణ్‌నందస్వామి, గంటా మనోహర్‌రెడ్డి, భైలూర్ యోగీష్ ప్రభు, కల్యాణ్‌స్వామి, అచ్యుతరావు, ప్రభాకర్, శిల్పారెడ్డి, పాల్గొన్నారు.




సీడీని ఆవిష్కరిస్తున్న కృష్ణమోహనరావు, వడ్డేపల్లి కృష్ణ తదితరులు

## తిరుప్పావై తెలుగు గీతాల సీడీ ఆవిష్కరణ

**చిక్కడపల్లి, జనవరి 13(ఆంధ్రజ్యోతి):** కలహంసి ఆర్ట్స్ ఆధ్వర్యంలో శనివారం త్యాగరాయగానసభలో గోదాదేవి రచించిన తిరుప్పావై అనువాదిత తెలుగు గీతాల సీడీ ఆవిష్కరించారు. ప్రసిద్ధ సాహితీవేత్త, సినీకవి డా.వడ్డేపల్లి కృష్ణ రచించిన సీడీని బీసీ కమిషన్ మాజీ ఛైర్మన్ డా.వకుళాభరణం కృష్ణమోహన్ ఆవిష్కరించి మాట్లాడుతూ.. పాశురాల ప్రాశస్త్యాన్ని తేటతెలుగు పదాలలో అందరికీ అర్థమయ్యేలా అద్భుతంగా రచించారని కృష్ణను ప్రశంసించారు. దూరదర్శన్ డైరెక్టర్ కె. కామేశ్వరి, వీకే దుర్గ, డా.టి.గౌరీశంకర్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పద్మశాలి మేళా కమిటీ కార్యవర్గం ఎన్నిక



శ్రీనివాస్

**చిక్కడపల్లి, జనవరి 13(ఆంధ్రజ్యోతి):** తెలంగాణ పద్మశాలి మేళా కమిటీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. శనివారం గాంధీనగర్ డివిజన్ జవహర్‌నగర్‌లోని మేళా కమిటీ కార్యాలయంలో కమిటీ అధ్యక్షుడిగా భీమనాతిని శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా చిప్ప అనంతరాములు, ప్రధానకార్యదర్శిగా పాచికంటి నాగమూర్తి, సంయుక్త కార్యదర్శిగా పరికిపండ్ల సుదర్శన్, కోశాధికారిగా చింతకింది జానయ్య, చీఫ్ అడ్వైజర్‌గా ఎస్ఎస్ జయరాజ్‌లను ఎన్నికయ్యారు.

## ఆలయాల వద్ద స్వచ్ఛ కార్యక్రమాలు చేపట్టాలి

**గోల్నాక, జనవరి 13 (ఆంధ్రజ్యోతి):** ఈనెల 22న అయోధ్యలో శ్రీరామ విగ్రహ ప్రతిష్ఠ, ఆలయ ప్రాంభోత్సవం నేపథ్యంలో గోల్నాక డివిజన్ జైస్వాల్‌గార్డెన్‌లోని మైసమ్మ దేవాలయంలో అయోధ్యరాముని పూజిత అక్షింతలకు ఆలయ పూజారులు సత్యంపంతులు, గోపిపంతులు పూజలు చేశారు. ఈ సందర్భంగా జైస్వాల్‌గార్డెన్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు, కరసేవకుడు చింతల శ్రీనివాస్‌ముదిరాజ్ మాట్లాడుతూ.. 22న అయోధ్య ఆలయ ప్రారంభోత్సవం సందర్భంగా ఈనెల14న నుంచి వారం రోజుల పాటు ప్రతి దేవాలయ పరిసరాల్లో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.

## భవానీ పంచపదుల మణిహారం సంపుటి ఆవిష్కరణ

**చిక్కడపల్లి జనవరి 13(ఆంధ్రజ్యోతి):** డా.భవానీ కృష్ణమూర్తి రచించిన లలితా సహస్ర భవానీ పంచపదులు మణిహారం సంపుటి ఆవిష్కరణ కార్యక్రమం శనివారం త్యాగరాయగానసభలో కాలేజ్ ఆఫ్ కేపీ ఆస్ట్రాలజీ ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిథిగా ప్రముఖ ఆధ్యాత్మిక వక్త డా.అనంతలక్ష్మి సంపుటిని ఆవిష్కరించి మాట్లాడారు. లలితాదేవికి సహస్రనామాలు, రూపాలున్నాయన్నారు. భవానీ తన పంచపదుల స్తోత్ర మణిహారంలో అమ్మవారి నామాల విశిష్టతను వివరించారన్నారు. ఆధ్యాత్మిక వేత్తలు నిట్టల కిరణ్మయి, పాండురంగ విఠల్, బాలసుబ్రహ్మణ్య శర్మ పాల్గొన్నారు. సుధ కొలచలను అధ్యక్షతన జరిగిన సభలో రాధా కుసుమ ఆధ్వర్యంలో కవి సమ్మేళనం నిర్వహించగా కవి సత్కారం చేశారు.

## బీఐడీఈఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న భాస్కరరావు తదితరులు

**చిక్కడపలిత్ల, జనవరి 13(ఆంధ్రజ్యోతి):** యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిఫరెంట్లీ ఏబుల్డ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (యూబీఐడీఈఎఫ్) ఉద్యోగుల సంఘం 2024 క్యాలెండర్‌ను ఆ బ్యాంక్ తెలంగాణ జోనల్ మేనేజర్ కె.భాస్కరరావు శనివారం ఆవిష్కరించారు. ఫెడరేషన్ ఆలిండియా ప్రధాన కార్యదర్శి పి.రాజశేఖర్ తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

## బోర్‌వెల్ పనులు ప్రారంభం



బోర్‌వెల్‌ను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ పావనివినయ్‌కుమార్

**చిక్కడపల్లి, జనవరి 13 (ఆంధ్రజ్యోతి):** గాంధీనగర్ డివిజన్ ఆంధ్రాకేఫ్ చౌరస్తా సమీపంలో సురభి పార్క్‌లో బోర్‌వెల్ పనులను కార్పొరేటర్ ఎ.పావనివినయ్‌కుమార్ శనివారం లాం ఛనంగా ప్రారంభించారు. కార్పొరేటర్ పావనివినయ్‌కుమార్ మాట్లాడుతూ.. బోర్ పనులతో పాటు పార్క్ అభివృద్ధి పనులను కూడా ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పెండింగ్‌లో ఉన్న బోర్‌వెల్ నిర్మాణ పనులు ప్రారంభించినందుకు స్థానికులు కార్పొరేటర్‌కు ధన్యవాదాలు తెలిపారు. బీజేపీ నేతలు వినయ్‌కుమార్, శ్రీకాంత్, సత్తిరెడ్డి, ఆకుల సురేందర్, నర్సింహ, సాయికుమార్, రాజశ్రీ, రవికిరణ్, కుమార్ పాల్గొన్నారు.

# ప్రజల మనిషి మర్రి చెన్నారెడ్డి: తమిళిసై

**ఘనంగా 105వ జయంతి**



మర్రి చెన్నారెడ్డి సమాధి వద్ద పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న గవర్నర్ తమిళిసై, మర్రి శశిధర్‌రెడ్డి కుటుంబసభ్యులు

**కవాడిగూడ, జనవరి 13 (ఆంధ్రజ్యోతి):** ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ మర్రి చెన్నారెడ్డి అని గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి, మాజీ కేంద్రమంత్రి, మాజీ గవర్నర్ మర్రి చెన్నారెడ్డి 105వ జయంతిని పురస్కరించుకొని శనివారం ఇందిరాపార్కు రాక్ గార్డెన్‌లో ఆయన సమాధి వద్ద మర్రి చెన్నారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఛైర్మన్ మర్రి రవీందర్‌రెడ్డి, సెక్రటరీ మాజీ ఎమ్మెల్యే మర్రి శశిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో జయంతి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గవర్నర్ తమిళిసై ముఖ్య అతిథిగా హాజరై సమాధి వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. ఆ తర్వాత మాజీ సీఎం నాదెండ్ల భాస్కర్‌తో పాటు మరి కొంతమంది ప్రముఖులు నివాళులర్పించారు. అనంతరం గవర్నర్ తమిళిసై మాట్లాడుతూ.. రాజకీయ నాయకులకు, యువతకు చెన్నారెడ్డి ఆశయాలు, ఆలోచనలు మార్గదర్శకం కావాలన్నారు. తమిళనాడు గవర్నర్‌గా ఆయన ఉన్న సమయంలో తాను పీజీ విద్యార్థినిగా ఉన్నానని ఆమె గుర్తు చేసుకున్నారు. మర్రి చెన్నారెడ్డి లలిత కళలను అమితంగా ప్రేమించే వారని మాజీ సీఎం నాదెండ్ల భాస్కర్‌రావు పేర్కొన్నారు. ఆయన స్మారకార్థంగా రాక్‌గార్డెన్‌ను ఒక కళాక్షేత్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మర్రి చెన్నారెడ్డి చిత్రపటంతో ఏర్పాటు చేసిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం మహిళలకు చీరలు పంపిణీ చేశారు.

## వేసవిలో నీటి ఎద్దడి నివారణకు పటిష్టమైన చర్యలు

**బర్కత్‌పుర, జనవరి 13 (ఆంధ్రజ్యోతి):** వేసవిలో మంచినీటి ఎద్దడి నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమాదేవి తెలిపారు. శనివారం డివిజన్ పరిధిలోని టూరిస్ట్ హోటల్ వద్ద మంచినీటి పైప్‌లైన్ వాల్ చెడిపోవడంతో మరమ్మతు పనులను కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మంచినీటి పైప్‌లైన్ల లీకేజీలను అరికట్టడానికి యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో జలమండలి ఏఈ భావన, బీజేపీ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షుడు కన్నె రమేష్‌యాదవ్, నాయకులు సుభాష్‌పటేల్, భీమ్‌రాజ్, రవియాదవ్ తదితరులు పాల్గొన్నారు.



పనులను పరిశీలిస్తున్న కన్నె ఉమాదేవి




బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న కేంద్ర మంత్రి రాజ్‌కుమార్‌సింగ్ తదితరులు

## కేంద్ర పథకాలు అర్హులకు అందజేయాలి

**విద్యుత్ శాఖ మంత్రి రాజ్‌కుమార్‌సింగ్**

**రాంనగర్, జనవరి 13 (ఆంధ్రజ్యోతి):** భారత్‌ను 2047 వరకు అభివృద్ధి చెందిన స్వావలంబన దేశంగా అభివృద్ధి చేస్తామని కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి రాజ్‌కుమార్ సింగ్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేదవారికి అందించాల్సిన అవసరం ఉందన్నారు. శనివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య పార్కు వద్ద ఎస్‌బీఐ తదితర బ్యాంకుల ఆధ్వర్యంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర పేరిట అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జరైన ఆయన మాట్లాడుతూ ముద్ర యోజన ద్వారా లబ్ధిదారులకు బ్యాంకుల రుణాలు ఇవ్వడం అభినందనీయమన్నారు. కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. వికసిత్ భారత్ సంకల్పయాత్ర మోదీ ఆదేశాలతో దేశవ్యాప్తంగా జరుగుతుందన్నారు. 2047 వరకు దేశంలో పేదరికం పోవాలని, అన్ని వర్గాలకు ప్రభుత్వ ఫలాలు అందాలన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలకు సంబంధించిన బ్రోచర్‌ను కేంద్రమంత్రి రాజ్‌కుమార్‌సింగ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్‌బీఐ జనరల్ మేనేజర్ దేబాశిష్‌మిత్ర, డిప్యూటీ జనరల్ మేనేజర్ మోహన్‌దాస్, ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ రమేష్‌రామ్, రాంనగర్ డివిజన్ కార్పొరేటర్ కె.రవిచారి, ఏజీఎం హరి, నాయకులు కలకోట అరుణ్‌కుమార్, రిజినల్ మేనేజర్ లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# రాముడి విగ్రహ ప్రతిష్ఠ ప్రధాని చేయడం రాజ్యాంగ వ్యతిరేకం

**దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్**



మాట్లాడుతున్న వడ్లమూరి కృష్ణస్వరూప్

**కవాడిగూడ, జనవరి 13 (ఆంధ్రజ్యోతి):** అయోధ్యలో రాముడి విగ్రహం ప్రతిష్ఠ ప్రధాని హోదాలో చేయడం రాజ్యాంగ వ్యతిరేకమని దళిత బహుజన పార్టీ (డీబీపీ) జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్ అన్నారు. శనివారం నగరంలోని పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. అన్ని మతాలు కూడిన ఇండియా సమాజంలో ప్రభుత్వం సెక్యులర్ విధానం అనుసరించాలని, రాజ్యాంగం నిర్దేశించిన ఆదేశాల ప్రకారం ప్రభుత్వం నడిపించే నేతలు నడుచుకోవాలన్నారు. ఒక మత కార్యక్రమంలో స్వయంగా ప్రధానమంత్రి హోదాలో రాముడి విగ్రహం ప్రతిష్ఠ చేయడం ఒక మతానికి ప్రాతినిధ్యం వహించే సంకేతం దేశ ప్రజలకు వెళ్తుతుందన్నారు అయోధ్యలో రామజన్మభూమి ట్రస్ట్ పాలకవర్గం ప్రతిష్ఠ చేయవచ్చునీ, ప్రధాని హోదాలో నరేంద్రమోదీ అధికారికంగా ప్రారంభించే ఆలోచన రాజ్యాంగ నిబంధనలకు విరుద్ధమని ఆయన తెలిపారు. ప్రభుత్వం సెక్యులర్ విధానంలో నడవాలన్నారు. పదేళ్ల దేశ సంపదను ప్రజల ఆస్తులను ఆదానీ, అంబానీ ఆర్య జాతి కార్పొరేట్ దోపిడీ వ్యాపార వర్గాలకు దోచిపెట్టారని ఆరోపించారు. ఇలాంటి మనువాదుల పాలన నుంచి ఇండియా రాజ్యాంగం రక్షించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు దాసరి భాస్కర్, బీరం సతీష్‌కుమార్, ప్రవీణ్‌కుమార్, జయరాజు, బండారి లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినులకు ముగ్గుల పోటీలు

**రాంనగర్, జనవరి 13 (ఆంధ్రజ్యోతి):** న్యూఏరా కళాశాల, సెయింట్ ఆడమ్స్ పాఠశాలలో విద్యార్థినీలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడానికి ఈ పోటీలు నిర్వహించామని తెలిపారు.



ముగ్గుల పోటీల్లో పాల్గొన్న విద్యార్థినులు

## 22 నుంచి ఉచిత మెగా ప్లాస్టిక్ సర్జరీ క్యాంపు

**బర్కత్‌పుర, జనవరి 13(ఆంధ్రజ్యోతి):** గ్రహణం మొర్రి, కాలిన గాయాలతో అవయవాలు వంకరలు, జన్యుపర లోపంతో శరీరంపై విపరీతమైన వెంట్రుకల పెరగడం వంటి సమస్యల నివారణకు ఉచిత ప్లాస్టిక్ సర్జరీ క్యాంపు నిర్వహిస్తున్నారు. ఈనెల 22 నుంచి ఫిబ్రవరి 5వ తేదీ వరకూ ఈ ఉచిత శిబిరం కొనసాగుతుందని, క్యాంపు కోసం నేటి నుంచి పేర్లు నమోదు చేసుకోవాలని నిర్వాహకులు రాంకీ ఫౌండేషన్ ఛైర్మన్ మువ్వ రాంరెడ్డి, గ్రీన్స్ లయన్స్ క్లబ్ ప్రతినిధులు విద్యాభూషన్, డాక్టర్ గులాబీ రాణి, పరావస్తు క్రియేటివ్ ఫౌండేషన్ ప్రతినిధి గద్దె భాస్కర్ శుక్రవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ మెగా ఉచిత ప్లాస్టిక్ సర్జరీ క్యాంపు అమెరికాకు చెందిన వైద్యులచే నిర్వహిస్తున్నట్టు తెలిపారు. నగరంలోని సీతారాంబాగ్‌లోని డాక్టర్ ఈశ్వర్‌చందర్ చారిటబుల్ ట్రస్ట్ ఆసుపత్రిలో చేపట్టనున్నట్టు వారు తెలిపారు. ఆసక్తి గల వారు తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఇతర వివరాలకు 7816079234, 9848241640 నెంబర్లలో సంప్రదించాలని ఈ సందర్భంగా వారు కోరారు.

# సంక్రాంతి సంబరాల్లో ఎమ్మెల్యే గోపాల్

**ముషీరాబాద్, జనవరి 13 (ఆంధ్రజ్యోతి):** సంక్రాంతి సంబరాలు శనివారం ముషీరాబాద్‌లో ఘనంగా జరిగాయి. భరత్‌నగర్‌లోని ఓ స్కూల్‌లో నిర్వహించిన ముగ్గుల పోటీలలో విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. భోగిమంటలు, రంగురంగుల హరివిల్లులు, పండుగ సంస్కృతి ఉట్టిపడేలా వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ముఠాగోపాల్ హాజరై ముగ్గులను పరిశీలించి విద్యార్థినులకు అభినందించారు. కార్యక్రమంలో ముఠా జైసింహ, ముషీరాబాద్ సీనియర్ నాయకులు శివ ముదిరాజ్, ఎండి మోహిన్, టెంట్ హౌస్ శ్రీనివాస్, బల్లా ప్రశాంత్, పూస గోరక్‌నాథ్, రేడియెంట్ హైస్కూల్ కరస్పాండెంట్ సయ్యద్ అన్వార్‌ఉల్లా, ప్రిన్సిపాల్ సయ్యద్ అహ్మద్ భక్తియార్, ఉపాధ్యాయులు మంజూశ్రీ, అనీషా, ఇర్ఫానా, శాంతి పాల్గొన్నారు.



ముగ్గులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్, సయ్యద్ అహ్మద్ భక్తియార్

## ఎన్టీఆర్ స్టేడియంలో రామమందిర కటౌట్ల తయారీ

**కవాడిగూడ, జనవరి 13 (ఆంధ్రజ్యోతి):** అయోధ్య రామమందిరం నిర్మాణంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేయనున్న స్వాగత తోరణాలు, ఫ్లెక్సీలు, కటౌట్‌ల తయారీకి నగరంలోని ఎన్టీఆర్ స్టేడియం వేదికైంది. తిరుపతి, కాణిపాకం, వేములవాడ, శ్రీశైలం యాదాద్రి తదితర పుణ్య క్షేత్రాల బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏర్పాటయ్యే కటౌట్‌లు, ఫ్లెక్సీలు చిన్నా ఆర్ట్స్ నిర్వాహకులే చేసేవారు. ప్రస్తుతం అయోధ్య రామాలయానికి సంబంధించి ఫ్లెక్సీలు, కటౌట్‌లు, స్వాగత తోరణాలు తయారు చేసే ఆర్డర్ సైతం వీరికే వచ్చింది. దీంతో రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు అయోధ్య రామమందిరానికి సంబంధించి ఫ్లెక్సీల ఆర్డర్ రావడం సంతోషంగా ఉందని చిన్నా సినీ ఆర్ట్స్ అధినేత చందర్‌రావు తెలిపారు. రెండు ఈ పనులు 21వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రధాన కూడళ్లలో కటౌట్లు, స్వాగత తోరణాలు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. అయోధ్య రాముడి ఆలయం ప్రారంభం సందర్భంగా కటౌట్లు, స్వాగత తోరణాలు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేసే ఆర్డర్ తమకు రావడం సంతోషంగా ఉందని చందర్‌రావు తెలిపారు.



రామమందిరం కటౌట్లు తయారు చేస్తున్న నిర్వాహకులు



**● బాగు చేయించాలి**

గోల్నాక చౌరస్తా శాంతినగర్ పోచమ్మ దేవాలయం కమాన్ వద్ద రోడ్డుపై ఉన్న చేతి పంపు చెడిపోవడంతో ప్రజలు అవసరాల కోసం నీరు లేక ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి వెంటనే చేతిపంపును బాగుచేయించి ప్రజల ఇబ్బందులను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

- గోల్నాక, ఆంధ్రజ్యోతి



చలో ఢిల్లీ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీ ఆర్.కృష్ణయ్య తదితరులు

## కులగణనపై కేంద్రం స్పష్టమైన ప్రకటన చేయాలి

**● ఫిబ్రవరి 5, 6 తేదీలలో బీసీల చలో ఢిల్లీ ● ఎంపీ ఆర్.కృష్ణయ్య**

**బర్కత్‌పుర, జనవరి 13 (ఆంధ్రజ్యోతి):** పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశపెట్టాలని పార్లమెంట్ ఎన్నికలలోపే కులగణనపై మోదీ ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని, బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని, కేంద్ర బడ్జెట్‌లో బీసీల అభివృద్ధికి రూ.2 లక్షల కోట్లు కేటాయించాలని ఎంపీ ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు ఫిబ్రవరి 5, 6వ తేదీలలో చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించి వేలాది మంది బీసీలతో పార్లమెంట్ ముట్టడిస్తున్నట్లు ఆయన తెలిపారు. శనివారం కాచిగూడ అభినందన్ గ్రాండ్ హోటల్‌లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ ఆధ్వర్యంలో బీసీ సంఘాల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆర్.కృష్ణయ్య హాజరై మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పదేళ్లలో బీసీల సంక్షేమానికి ఏం చేసిందో బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఏ రాజకీయ పార్టీ అయితే బీసీ కులగణన, పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెడతామని ప్రకటిస్తుందో ఆ పార్టీకే బీసీలు మద్దతు తెలుపుతారని అన్నారు. స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లను 22 నుంచి 50 శాతానికి పెంచాలని, క్రీమీలేయర్‌ను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ రంగంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ మాదిరిగా బీసీలకు సామాజిక రక్షణ భద్రతా చట్టాన్ని తీసుకురావాలని, సుప్రీంకోర్టు, హైకోర్టు జడ్జిల నియామకాలలో బీసీ, ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పించాలని, ప్రభుత్వరంగ సంస్థలలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా చలో ఢిల్లీ పోస్టర్‌ను ఆర్.కృష్ణయ్య ఆవిష్కరించారు. సమావేశంలో బీసీ సంఘాల నేతలు ఎర్ర సత్యనారాయణ, నీల వెంకటేష్, సుధాకర్ ముదిరాజ్, కోట్ల శ్రీనివాస్, నందగోపాల్, రామకృష్ణ, టి.రాజ్‌కుమార్, సి.రాజేందర్, ఉదయ్‌నేత, లింగయ్యయాదవ్, రాందేవ్, మల్లేష్, జి.కృష్ణయాదవ్, రాజేష్‌నేత పాల్గొన్నారు.




పుస్తకాలను ఆవిష్కరిస్తున్న అతిథులు

# సాహిత్య వారసత్వం కొనసాగాలి

**నందిని సిధారెడ్డి ● ముఖచిత్రం, ముందడుగు గ్రంథాల ఆవిష్కరణ**

**రవీంద్రభారతి, జనవరి 13 (ఆంధ్రజ్యోతి):** పుస్తకాలు చదవడమే తక్కువ అవుతున్న నేటి పరిస్థితుల్లో సాహిత్య వారసత్వాన్ని కొనసాగించడం అభినందనీయమని తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ ఛైర్మన్ నందిని సిధారెడ్డి అన్నారు. అమ్మంగి వేణుగోపాల్, ఆయన కుమార్తె అమ్మంగి కవితాస్వామి రచించిన పుస్తకాలను ఒకే వేదికపై ఆవిష్కరించుకోవడం గొప్ప అదృష్టంగా భావిస్తున్నానన్నారు. శనివారం రవీంద్రభారతి కాన్ఫరెన్స్ హాల్‌లో జయమిత్ర సాహిత్య సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో అమ్మంగి వేణుగోపాల్ రచించిన 'ముఖచిత్రం', అమ్మంగి కవితాస్వామి రచించిన 'ముందడుగు' పుస్తకాల ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఆచార్య జి.చెన్నకేశవరెడ్డి అధ్యక్షత వహించిన ఈ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన నందిని సిధారెడ్డి పుస్తకాలను ఆవిష్కరించి రచయితను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సాహిత్యాన్ని, పుస్తకాలను కాపాడుకోవాల్సిన అవసరముందని అన్నారు. తండ్రీ, కూతురు పుస్తకాలను ఆవిష్కరించుకోవడం మరిచిపోని విషయమన్నారు. ఇలాంటి వారసత్వాన్ని ప్రోత్సహించాల్సిన అవసరముందన్నారు. ప్రముఖ రచయిత డా.ఏనుగు నరసింహారెడ్డి మాట్లాడుతూ.. అమ్మంగి వేణుగోపాల్ ప్రేరణతో తనలాంటి వారు ఎంతో మంది కవిత్వం రాశారని గుర్తుచేశారు. ఆయన కుమార్తె కవితాస్వామి కూడా ప్రేరణ పొంది కవిత్వం రాయడం అభినందనీయమని అన్నారు. శిల్పం సమాజానికి కనిపించేలా చేసేవారే కవి అని అన్నారు. తెలంగాణ భాషాభివృద్ధికి అమ్మంగి వేణుగోపాల్ కృషి చాలా ఉందని అన్నారు. జంట పుస్తకాలను ఆవిష్కరించుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టి.వి.నరసింహస్వామి, పిలక్ష్మీనారాయణ, తిరునగరి దేవకీదేవి, డా.అప్పం పాండయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలి

**● బడ్జెట్‌లో 20 శాతం నిధులు కేటాయించాలి ● ప్రొఫెసర్ హరగోపాల్**



మాట్లాడుతున్న ప్రొఫెసర్ జి.హరగోపాల్

**రాంనగర్, జనవరి 13 (ఆంధ్రజ్యోతి):** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యావ్యవస్థను బలోపేతం చేయాలని తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ జి.హరగోపాల్ డిమాండ్ చేశారు. రాష్ట్ర బడ్జెట్‌లో కనీసం 20 శాతం నిధులు కేటాయించి వాటిని విద్యా సంస్థల కోసమే ఖర్చు చేయాలని సూచించారు. శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రభుత్వ విద్యా పటిష్టత - సమాజ భాగస్వామ్యం - ప్రభుత్వ కర్తవ్యాలు అనే అంశంపై సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ హరగోపాల్ హాజరై మాట్లాడారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల విద్యారంగం తీవ్ర సంక్షోభంలోకి నెట్టివేయబడిందని అన్నారు. తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు ప్రొఫెసర్ చక్రధర్‌రవు, కార్యనిర్వాహక కార్యదర్శి ప్రొఫెసర్ కె.లక్ష్మీనారాయణ, నాయకులు అట్లూరి విజయ్, పెద్దింటి రామకృష్ణ, కె.ఎస్.ప్రదీప్, ఎం.ఎం.కిష్టప్ప, పరశురాం, నాగిరెడ్డి, పి.మహేష్ తదితరులు పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి తరగతికి ఒక గది, ఒక ఉపాధ్యాయుడు ఉండాలని, ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. బాసర ట్రిబుల్ ఐటీలో జరుగుతున్న విద్యార్థుల ఆత్మహత్యలపై విచారణ జరిపించాలని వారు ప్రభుత్వానికి సూచించారు.

## 'చట్టాలపై ఏకపక్ష నిర్ణయం సరికాదు'

**రాంనగర్, జనవరి 13 (ఆంధ్రజ్యోతి):** పార్లమెంట్‌లో ఇండియన్ ప్లీనరీ కోర్టు (ఐపీసీ), క్రిమినల్ ప్రొసీజర్ కోర్టు (సీఆర్‌సీ), ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ వంటి పాత చట్టాలను మార్చడం సరైంది కాదని హైకోర్టు న్యాయవాది లంకాల హరీష్ అన్నారు. పార్లమెంట్‌లో మూడు చట్టాలను ప్రవేశపెట్టి కొన్ని పదాలను మారుస్తున్నామని చెప్పి కొత్త చట్టాలను తీసుకురావడంలో అడ్వొకేట్స్, జడ్జిలు, బార్ అసోసియేషన్ వారితో చర్చలు జరుపకుండా పాలకులు ఏకపక్షంగా తీసుకురావడం సరైంది కాదన్నారు. శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆలిండియా లాయర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 124ఏ రాజద్రోహం కేసును తీసేయాలని సుప్రీంకోర్టు పేర్కొందని అయితే పాలకులు దానిని తీసేసి దేశద్రోహం కేసును తీసుకురావడం హాస్యాస్పదం అన్నారు. కార్యక్రమంలో నాయకులు పార్థసారధి, రాంచంద్రరెడ్డి, శైలజ నాగేశ్వర్, మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



భోలక్‌పూర్ బాకారంలోని భ్రమరాంభ మల్లికార్జునస్వామి దేవాలయం

## భ్రమరాంభ మల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**ముషీరాబాద్, జనవరి 13 (ఆంధ్రజ్యోతి):** భోలక్‌పూర్ బాకారంలోని వంద సంవత్సరాల చరిత్ర గల భ్రమరాంభ మల్లికార్జున స్వామి (మల్లన్న) జాతర శనివారం నుంచి ప్రారంభమయింది. స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించేందుకు భారీ వేదికను ఏర్పాటు చేశారు. ఈనెల 16 వరకు స్వామివారిని అలంకరించడంతో పాటు వివిధ రకాల పుష్పాలతో పూజలు నిర్వహించనున్నారు. మల్లన్నజాతర మహోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు ఆలయ కమిటీ మేనేజింగ్ ట్రస్టీ నల్లవెల్లి అంజిరెడ్డి తెలిపారు.